సేవాగుణంతో పనిచేయాలి

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న చేపూరి లక్ష్మణ్, సింగారపు రమేశ్ గుప్తాలు

చిక్కడపల్లి,సెప్టెంబర్ 23: ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు చేపూరి లక్ష్మణ్ గుప్తా, మాజీ అధ్యక్షుడు సింగారపు రమేశ్ గుప్తాలు అన్నారు. చిక్కడ పల్లి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని కార్మిక శాఖ కార్యాలయం సమీపంలో గుడిశెట్టి శంకరయ్య సతీమణి వెంకటలక్ష్మి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ తమ సంఘం ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు పొద్దు టూరి నరసింహ రావు, సంఘం నాయకులు పల్లెర్ల రమేశ్, కేవీపీ ప్రసాద్, వెంకట సుబయ్య, బాలచందర్, మామిండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పురస్కారాలు.. బాధ్యతను పెంచుతాయి

పద్మావతికి పురస్కారం బహూకరిస్తున్న వక్తలు

రవీంద్రభారతి,సెప్టెంబర్ 23 : సమాజంలో పుర స్కారాలు బాధ్యత పెంచడంతో పాటు ఇతర సమాజ సేవకులకు స్ఫూర్తిని కలిగిస్తాయని పలువురు వక్తలు పేర్కొన్నారు.సోమవారం తిరుపతి సిటీ చాంబర్ 27వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రపతి అవార్డు గ్రహీత దివ్యాంగురాలు డా. పి.పద్మావతికి ఉగాది పుర స్కారాల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమా నికి వక్తలుగా తిరుపతి ఎమ్మెల్యే ఆర్.ఎన్.శ్రీనివాస్, ఎమ్మెల్సీ డా.సిపాయి సుబ్రహ్మణ్యం,మాజీ టీటీడీ పాల కమండలి సభ్యులు అశోక్‌కుమార్, హరిప్రసాద్‌లు విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం డా.పి. పద్మావతికి ఉగాది పురస్కారం ప్రదానం చేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..30 ఏండ్లుగా నాటక ,కళా, సేవా రంగాల్లో సేవలను గుర్తించి పురస్కారా లను బహూకరించడం అభినందనీయమన్నారు.పద్మా వతి భవిష్యత్‌లో మరిన్ని అవార్డులను పొందాల న్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్, కేఎస్ వాసు, స్వరాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు అందించడంలో..

కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బొల్లారం పోలీస్‌స్టేషన్ ఆవరణలో విలేకరులతో మాట్లాడుతున్న మురా జయసింహ, బీఆర్ఎస్ నాయకులు

- గాంధీ దవాఖానకు వెళ్లకుండా బీఆర్ఎస్ నాయకుల అడ్డగింత
- పోలీస్‌స్టేషన్‌కు తరలింపు

ముషీరాబాద్/ చిక్కడపల్లి, సెప్టెంబర్ 23: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వం విఫ లమైందని బీఆర్ఎస్ యువజన విభాగం నేత ముఠా జయసింహ విమర్శించారు. సోమవారం ప్రభుత్వ ఆసు పత్రులలో అందిస్తున్న వైద్యంపై అధ్యయనం చేసేందుకు మాజీ డిప్యూటీ సీఎం రాజయ్య నేతృత్వంలో ఏర్పడిన నిజ నిర్ధారణ కమిటీ గాంధీ ఆసుపత్రికి రాగా వారికి మద్దతుగా ముషీరాబాద్ నియోజకవర్గానికి చెందిన బీఆ ర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. గాంధీ ఆసుపత్రిలోకి వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు వారిని అరెస్టు చేసి బొల్లారం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సంద ర్భంగా ముఠా జయసింహ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తం గా ప్రజలు వివిధ రోగాలు, అంటు వ్యాధులతో బాధప డుతుంటే మెరుగైన వైద్యం అందించాల్సిన ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆరోపించారు. ఒక్క గాంధీ ఆసుప త్రిలోనే 50 మంది చిన్నారులు మృత్యువాత పడ్డారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో దీన్‌దయాల్‌రెడ్డి, శివ ముదిరాజ్, శ్రీధర్‌రెడ్డి, సుధాకర్, సాయి రెడ్డి, ప్రవీణ్, సత్యనారా యణ, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, ముషీరాబాద్ బీఆర్ఎస్ నాయకులు వి. సుధాకర్‌గుప్తా, రవియాదవ్ తదితరులు

ముషీరాబాద్ బీఆర్ఎస్ నాయకుడు ముఠా జయసింహను అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలిస్తున్న పోలీసులు

గొప్ప వాగ్గేయకారుడు అన్నమయ్య

సుమలతకు పురస్కారాన్ని అందజేస్తున్న సుద్దాల అశోక్‌తేజ, వంశీ రామరాజు

ముషీరాబాద్, సెప్టెంబర్ 23: తాళ్లపాక అన్నమాచార్యులు గొప్ప వాగ్గేయకారుడని సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ అన్నారు. సోమవారం త్యాగరాయ గాన సభలో నిర్వహించిన అన్నమయ్య కళాస మితి వార్షికోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జానపదం లేకుండా ఏ పాట పుట్టలేదని, అఘనత అన్నమాచా ర్యకే దక్కిందన్నారు. ఈ సందర్భంగా 36 నిమిషాల పాటు 72 కీర్తనలు ఆలపించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించు కున్నారు. అనంతరం తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ జ్యూరీ సభ్యుడు టీవీ అశోక్‌కుమార్ నిర్వహణ సంస్థ అధ్యక్షురాలు జి సుమలతకు ధృవపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో వంశీ రామరాజు, దైవజ్ఞశర్మ, రవి వర్మ, సుందరకృష్ణ, మాధవి, ఉదయశ్రీ తది తరులు పాల్గొన్నారు.

సబ్బని లక్ష్మీనారాయణ గొప్ప రచయిత

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్.కే. వీ రమణాచారి

రవీంద్రభారతి, సెప్టెంబర్ 23 : తెలం గాణ భాషా సాంస్కృతిక శాఖ, శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ప్రముఖ రచ యిత డా.సబ్బని లక్ష్మీనారాయణ రచించిన 'సబ్బని సాహిత్య వ్యాసములు గ్రంథావిష్క రణ సోమవారం రవీంద్రభారతిలో నిర్వహిం చారు.సంకెపల్లి నాగేంద్ర శర్మ సభా అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డు డాక్టర్ కే.వి రమణాచారి విచ్చేసి సబ్బని సాహిత్య వ్యాసములు గ్రంథావిష్కరణ చేశా రు. సాహితీవేత్త ఏనుగు నరసింహారెడ్డి, దేవ దాసు, ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు,సాహి తీవేత్త శ్రీమానస ఆర్ట్ థియేటర్ వ్యవస్థాప కులు రఘుశ్రీ, కోక భవాని , లలితవాణి, బం డారు రామచంద్రారావు పాల్గొన్నారు.

పార్టీలో ఉన్నవారికే ఏకలవ్య కార్పొరేషన్ కేటాయించాలి

మెహిదీపట్నం, సెప్టెంబర్ 23 : ఏక లవ్య కార్పొరేషన్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఎరుకల సామా జిక వర్గానికే ఇవ్వాలన్నారు. సోమ వారం తెలంగాణ ఎరుకల ఏకలవ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు. పార్టీలో ఎప్పటి నుంచో పనిచేస్తున్న ఎరుకల సామాజిక వర్గం నాయ కులకే కార్పొరేషన్ పదవిని ఇవ్వాలని వారు మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో బుడ్డా సత్యనారాయణ,కూరాకుల కృష్ణ, ఎల్లయ్య, రాజు, మల్లికార్జున్, చర్ల రమేష్, శివ కుమార్, యాదగిరి,సాయి,డి.కృష్ణ తదిత రులు పాల్గొన్నారు.

అక్టోబర్ 13న ఎగ్జిబిషన్‌లో అలయ్ బలయ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

అబిడ్స్, సెప్టెంబర్ 23 : అలయ్ బలయ్ ఫౌండేషన్ ద్వారా అక్టోబర్ 13న నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్ నిర్వహించనున్నట్లు హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ఫౌండేషన్ చైర్ పర్సన్ బి .విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులతో పాటు గవర్నర్ పీఎస్ కైలాష్ నాగేష్ పాల్గొన్నారు.

అక్కినేని శత జయంతి సందర్భంగా..

యుగళమధురిమలు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వక్తలు

రవీంద్రభారతి, సెప్టెంబర్ 23 : తెలంగాణ భాషా సాం స్కృతిక శాఖ సౌజన్యంతో శో భా ఇంటర్నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో డా.అక్కినేని నాగే శ్వరరావు శత జయంతి ఉత్స వాలను పురస్కరించుకొని రవీంద్రభారతిలో అక్కినేని యుగళ మధురిమలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వక్తలుగా హైకోర్టు అడ్వకేట్ వెంకటేశ్వరి, డాక్టర్ మామిడి హరికృష్ణ,విజయదుర్గలు విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ అక్కినేని నాగేశ్వరరావు వెండితెరపై వెలిగిన గొప్ప నటుడని, ఆయన నటించిన సినిమాలు తెలుగు జాతి ఉన్నంత వరకు స్థిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షురాలు శోభారాణి, లంకా లక్ష్మీనారాయణ, ఎస్.వి రామారావు తదితరులు పాల్గొన్నారు.

గో రక్షణ కోసం.. మహా పాదయాత్ర

పూజల అనంతరం ర్యాలీని ప్రారంభిస్తున్న గో సేవా ఫౌండేషన్ సభ్యులు

అబిడ్స్, సెప్టెంబర్ 23: గోరక్ష, భూ రక్ష, పర్యావరణ రక్షణ కోసం గోరక్ష మహా పాద యాత్రను తలపెట్టినట్లు అఖిల భారత గో సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బాలకృష్ణ గురుస్వామి పేర్కొన్నారు. బషీర్‌బాగ్‌లోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు ని ర్వహించిన అనంతరం పుంగనూరు ఆవుతో కలిసి హిమాయత్‌నగర్ టీటీడీ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు తలపెట్టిన ఈ మహా పాదయాత్ర ఈ నెల 27న జమ్మూ కశ్మీర్ లోని శ్రీ శంకరాచార్య ఆలయంలో హో మంతో ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. 14 రాష్ట్రాల మీదుగా ఆరు నెలల పాటు 4900 కిలో మీటర్లు ఈ పాదయాత్ర కొనసా గనున్నట్లు వివరించారు. గోవుతో పాటు పాదయాత్ర నిర్వహిస్తూ గోవుల రక్షణ, గోవుల కారణంగా పర్యావరణానికి కలిగే లాభాలను వివరిస్తూ ప్రజలలో చైతన్యంతీసు కొస్తామని బాలకృష్ణ గురుస్వామి తెలిపారు.

గంజాయి, నగదు స్వాధీనం మహిళ అరెస్ట్

అబిడ్స్, సెప్టెంబర్ 23 : ఎక్సైజ్ ఎస్‌టీఎఫ్ సిబ్బంది పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి గంజాయిని స్వాధీనం చేసుకొని పలువురిని అరెస్ట్ చేశారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఎస్‌టీఎఫ్ టీమ్ లీడర్ నంద్యాల అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం....అప్పర్ ధూల్‌పేట్ బలరాం గల్లీలోని ఓ ఇంట్లో మహిళ గంజాయి అమ్ముతున్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్‌టీఎఫ్ సిబ్బంది సోమ వారం తనిఖీలు నిర్వహించారు. సంధ్యాబాయి అనే మహిళ నుంచి 1.863 కిలోల గంజాయితో పాటు రూ. 62 వేల నగదును స్వాధీనం చేసుకు న్నారు. సంధ్యాబాయికి గంజాయి సరఫరా చేసిన అభిషేక్‌సింగ్, సంజనాబాయి, రాజ్ నందిని సింగ్, అతీష్‌సింగ్‌లపై కూడా కేసు నమోదు చేసినట్లు అంజిరెడ్డి తెలిపారు.

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ గుట్టురట్టు

- రూ. 8 లక్షల నగదు స్వాధీనం

సుల్తాన్‌బజార్, సెప్టెంబర్ 23: ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లో కొనసాగుతున్న క్రికెట్ బెట్టింగ్ రాకెట్‌ను సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ బృందం, సుల్తా న్‌బజార్ పోలీసులు ఛేదించారు.ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసా చారి తెలిపిన వివరాల ప్రకారం గోవా కేంద్రంగా హైదరాబాద్‌లో కొనసాగిస్తున్న క్రికెట్ బెట్టింగ్ యాప్‌లో బెట్టింగ్ అమౌంట్ కలెక్షన్ ఏజెంట్‌గా కొనసాగుతున్న జాంబాగ్‌లోని వాల్‌స్ట్రీట్ అ పార్ట్ మెంట్‌లో నివసిస్తున్న వికాస్ జైన్(41)ను విశ్వాస నీయ సమాచారం మేరకు దాడి చేసి వికాస్‌జైన్‌ను అరెస్టు చేసి రూ. 8 లక్షల నగదు,ఒక మొబైల్ ఫోన్,ఒక సుజుకి యాక్సెస్, లెక్కింపు యంత్రాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. విచారణలో వికాస్ జైన్ వివిధ రాష్ట్రాలకు చెందిన 35 పంటర్‌లతో పరి చయాలు కలిగిఉన్నాయన్నారు. ఈ దాడిలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ టాస్క్‌ఫోర్స్ హైద రాబాద్ వైవీఎస్ సుధీంద్ర, ఇన్‌స్పెక్టర్ ఎన్ రామ కృష్ణ,ఎస్ఐ నవీన్‌తో పాటు టాస్క్‌ఫోర్స్,సుల్తాన్‌బ జార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రావెల్ సంస్థపై కేసు నమోదు

కాచిగూడ,సెప్టెంబర్ 23: అమాయకులను నమ్మించి డబ్బులు దండుకున్న ఓ ట్రావెల్ ఏజె న్సీపై కాచిగూడ పోలీసులు కేసు నమోదు చేశారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ చంద్రకుమార్ తెలిపిన వివ రాల ప్రకారం కడపకు చెందిన గంటసాల సుభాశ్ చంద్ర(44) కుద్బిగూడలో లోటాస్ హాలిడే టూర్స్, ట్రావెల్స్ ఏజెన్సీని నడుపుతున్నాడు. కొంత కాలంగా అమాయకులను మభ్యపెట్టి విదేశీ వీసా లు, విహార యాత్రలకు వెళ్లేందుకు టికెట్లను ఇప్పి స్తానని వారి నుంచి రూ.30 లక్షలు దండుకున్నా డు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేపు సమగ్ర కులగణనపై సదస్సు

కాచిగూడ,సెప్టెంబర్ 23: కొండా లక్ష్మణ్‌బా పూజీ 109 జయంతి ఉత్సవాలను పురస్కరించు కుని ఈ నెల 25న సమగ్ర కులగణన-సామాజిక న్యాయం అనే అంశంపై సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సదస్సును నిర్వహిస్తు న్నట్లు ఉత్సవ కమిటీ చైర్మన్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం తెలిపారు.

మెథడిస్ట్ ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ప్రతినిధులు

కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

అబిడ్స్, సెప్టెంబర్ 23 : మెథడిస్ట్ ఇంజినీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం సుస్థిర నీరు, వ్యర్థాల నిర్వహణపై ఏఐసీటీఈ ప్రాయోజిత అటల్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంను ప్రారంభించారు. డబ్ల్యూఓడబ్ల్యూ-ఐ టీసీ లిమిటెడ్ డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎస్ఎన్ ఉమాకాంత్ ముఖ్య అతిథిగా విచ్చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొనే అనేక సమస్యలలో వాతావరణ మార్పు ఒకటని, శక్తి విని యోగంతో చర్యలు బహుళ గ్రహ సంక్షోభాలకు దోహద పడుతాయన్నారు. కమ్యూనిటీ ఎంగేజ్ మెంట్ అండ్ గ్రాంట్స్ మేనేజర్ మిన్నుమ్ రెడ్డి సాహితి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. వేస్ట్ రీసైక్లింగ్‌పై అవగాహన పెంచుతూ కంటి ఆరోగ్యాన్ని ప్రోత్సహించడం కార్యక్రమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 28 వరకు కొనసాగుతుందని శ్రీకాంత్ తెలి పారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కె కృష్ణారావు, డైరెక్టర్ డాక్టర్ ఎం లక్ష్మీపతి రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభు జి బెన కాప్, తదితరులు పాల్గొన్నారు.

రామాయణ్ మేళాను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న మేళా చీఫ్ కన్వీనర్ గోవిందర్‌రాథి

అబిడ్స్,సెప్టెంబర్ 23: రాజస్థాని ప్రగతి సమాజ్, ఎగ్జిబిషన్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించే రామాయణ్ మేళాను అక్టోబర్ 3 నుంచి 12 వరకు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో నిర్వహించనున్నట్లు రామా యణ్ మేళా చీఫ్ కన్వీనర్ గోవిందర్‌రాథి అన్నారు. రాజస్థాని ప్రగతి సమాజ్ కార్యా లయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ సంవత్సరం నిర్వహించే రామాయణ్ మేళాను విజయవంతం చే యాలన్నారు. అనంతరం పలు ఉత్సవాల కమిటీలను ఏర్పాటు చేశామన్నారు.

బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

అబిడ్స్, సెప్టెంబర్ 23: తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వేంక టేశ్వర స్వామి మహా ప్రసాదం లడ్డు తయారీలో కల్తీ సరుకులను సరఫరా చేసి అపచారం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని జాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ రాకేష్ జైస్వాల్ డిమాండ్ చేశారు. ఇందుకు నిరసనగా సోమవారం గౌలిగూడలో మాజీ సీఎం వైస్ జగన్మోహన్ రెడ్డి ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రాకేష్ జైస్వాల్ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రఖ్యాతి పొందిన ఈ ఆలయ మహా ప్రసాదం లడ్డు తయారీ సరు కుల సరఫరాలో గోల్‌మాల్ జరగడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ఏపీ సీఎం చంద్రబాబు నాయు డు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు ప్రత్యేక చర్యలు తీసుకుని హిందూ సనాతన ధర్మం బోర్డును వీలైనంత త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు.

ఉచిత వైద్యశిబిరం

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. కవాడిగూడ డవిజన్ లోని మగ్గు బస్తీలో సోమవారం సీసన్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబి రాన్ని డాక్టర్ లక్ష్మణ్ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు.-చిక్కడపల్లి

ట్రైనీ కానిస్టేబుల్స్‌కు డ్రగ్స్‌పై అవగాహన

డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తున్న టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా

అంబర్‌పేట, సెప్టెంబర్ 23: అంబర్ పేటలోని పోలీస్ ట్రైనింగ్ కళాశాలలో సోమవారం ట్రైనీ కానిస్టేబుళ్లకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. పీటీసీ ప్రిన్సి పాల్ మధుకర్‌స్వామి నేతృత్వంలో జరి గిన ఈ అవగాహన కార్యక్రమానికి టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డ్రగ్స్ ను గుర్తించడం ఎలా? విచారణ , న్యాయ పద్ధతులు, సమాజంపై డ్రగ్స్ ప్రభావం, ఎలా కట్టడి చేయడం వంటి అంశాలను ట్రైనీ కానిస్టేబుళ్లకు డైరెక్టర్ వివరించారు.

మత్తు మందు ఇచ్చి.. ఆభరణాలు చోరీ

కాచిగూడ, సెప్టెంబర్ 23 : మైసూర్ రైల్లో గుర్తు తెలియని దుండగులు రైల్వే ప్రయాణికుడికి మత్తు బిస్కెట్లు ఇచ్చి బంగారు ఆభరణాలు, నగదు దోచుకెళ్లారు. కాచిగూడ ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం.. కర్ణాటకలోని అస్సాన్‌కు చెందిన సిద్దేశ్ ఈ నెల 18న బెంగళూర్‌కు వెళ్లడానికి కాచిగూడ రైల్వేస్టేషన్‌లో మైసూర్ ఎక్స్‌ప్రెస్ రైలు ఎక్కాడు. అనంతరం గుర్తు తెలియని దుండగులు సిద్దేశ్ దగ్గరికి వచ్చి అతడితో మాటామాట కలిపి మత్తు బిస్కెట్లు ఇవ్వగా అతడు తిని స్పృహ కోల్పోయాడు. అనం తరం అతడి వద్ద నుంచి 7 తులాల బం గారు ఆభరణాలు, రూ.50 వేలు దొంగిలిం చారు. సోమవారం రాత్రి సిద్దేశ్ కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే సీఐ తెలిపారు.

30న సచివాలయం ముట్టడి

రవీంద్రభారతి,సెప్టెంబర్ 23 : ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, క్రీమిలేయర్‌కు వ్యతిరేకంగా ఈ నెల 30న సచివాలయ ముట్టడి కార్య క్రమం గోడపత్రికను దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వ రూప్ విడుదల చేశారు.ఈ సందర్భంగా వడ్లమూరి కృష్ణస్వరూప్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయా లని డిమాండ్ చేశారు.ఈనెల 30న ఉదయం 11 గంటలకు సచివాలయం ఎదుట నిరసన, ఆందోళన .ముట్టడి కార్య క్రమం ఉంటుందని కృష్ణస్వరూప్ తెలి పారు.ఈ కార్యక్రమంలో సుచంద్ర, చిప్పరి సుబ్బారావు పాల్గొన్నారు.

IN THE HIGH COURT FOR THE HON'BLE FAMILY COURT RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR

I.A.No. 1208 of 2024 in OP No. 11 of 2024

Between:

G.H. Pavan Kumar, S/o. Late Seshadri, Aged about 51 years, Occ: Service, R/o. H.No. 23-23, Krishnaveni Nagar, Opp: A.P. Fruit Market, Kothapet, Hyderabad - 500 060 ... Petitioner

And

Hanuman Rama Devi Gudimetta, W/o. G.H. Pavan Kumar, Aged about 48 years, Occ: Teacher, R/o 1-3-183/39/13/F, Plot No. 17, P & T Colony, Gandhinagar, Hyderabad. ...Respondent

Please Take Notice that the petitoner herein filed OP. No. 11 of 2024 on the file of in the court of Hon'ble Family court Ranga Reddy District at L.B.Nagar the Hon'ble Court ordered personal notice several times but the notices all are return also the Hon'ble court sent notices to you also that notices returned hence Hon'ble Court ordered notice through paper publication and matter posted on 30.09.2024 hence to may be appear personally or through engaged counsel and appear on that day before the Hon'ble Court at 10.30 AM you have not appeared on that day the Hon'ble Court may be decided on merits in your absence hence this notice.

By order of the court

Jayanti S.C. Sekhar, M.A.B.L., B.Ed
P.G. Dip.in. I.R&P.M., Nitya Nageswari
J. Leela Rathana Kumari, Advocates
H.No.1-8-702/105/3, 3rd Floor Flot No. 306, Shruthi Mansion Padma Colony Nallakunta, Hyderabad-44, Mobile No.: 9848299549

అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహ్మద్ కౌసర్‌మొహినుద్దీన్

సమస్యలు లేకుండా చూడాలి

మెహిదీపట్నం, సెప్టెంబర్ 23 : కాలనీల్లో డ్రైనేజీ సమస్యలను పరిష్కరించడానికి బీఆ ర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్వాన్ నియో జకవర్గం టోలిచౌకి, గోల్కొండ, నానల్‌నగర్, లంగర్‌హౌస్ డివిజన్‌లలో డ్రైనేజీ ఆధునీ కరణకు రూ. 297 కోట్లతో చేపట్టిన అభి వృద్ధి పనులను వేగంగా పూర్తి చేయడా నికి అధికారులు కృషి చేయాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. ఈ మేరకు సోమవారం జలమండలి ప్రాజెక్ట్ అధికారులతో ఎమ్మెల్యే సమా వేశం నిర్వహించి పనులలో వేగం పెంచా లని సూచించారు. డ్రైనేజీ ఆధునీకరణ పనులు చాలా మందకొడిగా సాగుతున్నా యని దీని వల్ల ప్రజలకు ఇబ్బందులు కలుగు తున్నాయని ఎమ్మెల్యే వారికి వివరించారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ఇలాహి మసీదులో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్

మెహిదీపట్నం, సెప్టెంబర్ 23 : ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి కృషి చేస్తున్నామని నాంపల్లి ఎమ్మెల్యే మహ్మద్ మాజీద్ హుస్సేన్ అన్నారు. సోమవారం మెహిదీపట్నం ప్రియా కాలనీలో ఉన్న ఇలా హి మసీదులో పలు అభివృద్ధి పనులను ఎ మ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు అన్ని రకాల సదుపాయాలను కల్పించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

మల్లేపల్లిలో పరిశుభ్రత పనులు

మల్లేపల్లిలో పరిశుభ్రత పనులను జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం చేపట్టారు. ఈ పనులను ఎంఐఎం కార్పొరేటర్ జాఫర్‌ఖాన్ పర్యవేక్షిం చారు. - మెహిదీపట్నం

సత్కారం : తెలంగాణ సంగీత నాటక అకాడమీ సౌజన్యంతో నవ్య నాటక సమితి ఆధ్వర్యంలో నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో జరుగుతున్న 49వ అఖిల భారత సంగీత, నృత్య పోటీలలో భాగంగా ఐదవ రోజు సోమవారం నృత్య గురువులు సంజయ్‌కుమార్ జోషి, రోహన్ దహర్, మధుమతి కులకర్ణి, సంధ్యారాణిలను సత్కరించారు.

- తెలుగు యూనివర్సిటీ